ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

- మారుమూల ప్రాంతాలకు మెరుగైన వైద్యసేవలు
- మెడికల్ క్యాంప్‌ను పరిశీలించిన జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



తోళ్లమడుగులో వైద్య శిబిరానికి తరలివచ్చిన ప్రజలు



బనగానపల్లె వైద్య శిబిరంలో రోగులకు వైద్యులు పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్లు

కొలిమిగుండ్ల: ప్రజారోగ్య సంరక్షణే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించారని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని తోళ్లమడుగు గ్రామ సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను జెడ్పీ చైర్మన్ పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల పంపిణీపై ఆరా తీశారు. తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె, ఉమ్మాయిపల్లె తండా, కోర్నపల్లె, అబ్దులాపురం గ్రామాలకు చెందిన 409 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు రవికుమార్, జయరాముడు, యమున, నాగార్జున ప్రజలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. 12 మందిని ఆరోగ్యశ్రీ కింద నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీచైర్మన్ మాట్లాడుతు గతంలో ఎవరూ చేయని విధంగా ప్రభుత్వం వైద్యరంగానికి ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు మొలక రాజారెడ్డి, లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, శివారెడ్డి, రామనాథరెడ్డి,కొండయ్యగౌడ్,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

520 మందికి వైద్య పరీక్షలు

బనగానపల్లె : స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఎంపీడీఓ శివరామయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం వరకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. డాక్టర్లు లలిత, శైలజ, సోహైల్‌బాబు, లక్ష్మీతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మంజుల, గ్రేస్, సుమలత, ఎంపీహెచ్‌ఈఓ సుబ్బరాయుడు ప్రజలకు బీపీ షుగర్, కంటి, కీళ్ల నొప్పులు, ఆస్తమా, గుండె తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దాదాపు 520 మంది రోగులు వైద్య సేవలు పొందారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ ఖలీల్,ఈఓఆర్డీ గురుప్రసాద్,పీఎస్ నాయక్, ఏఎన్ఎంలు,ఆశావర్కర్లు సచివాలయ సిబ్బంది వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

ప్యాపిలి : పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, వైద్యాధికారి ఇంతియాజ్‌ఖాన్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని హుస్సేనాపురం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 520 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో వైద్యులు జయలక్ష్మీ,గౌస్ అహ్మద్ ఫీర్,ఈఓఆర్డీ బాలకృష్ణుడు, ఎంఎల్ఓ షాషావలి, ఎంపిటీసీ నరసింహులు, సచివాలయం కన్వీనర్ మల్లేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

350 మందికి వైద్య పరీక్షలు

అవుకు: మండల పరిధిలోని మంగంపేటలో గురువారం ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌లో 350 మందికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు వినోద్ కుమార్, ఇందిరా, రాఘవేంద్ర, రాజేష్ ప్రజలకు బీపీ, షుగర్, గుండె, కంటి తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్జరీలు అవసరమైన 15 మంది రోగులను ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు.

సురక్ష.. ప్రజల ఆరోగ్యానికి రక్ష

కోవెలకుంట్ల: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తోందని తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ సయ్యదు స్నీగా, గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సొదరదిన్నె గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు మేఘన, మహబూబ్ సుభాని, అశోక్, నాగరాజులు సొదరదిన్నె, అమడాల, గుంజలపాడు గ్రామాలకు చెందిన 402 మంది ఓపీ నమోదు చేసుకున్నారు. 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు గతంలో కంటి పరీక్షలు చేసిన 30 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. 14 మంది గర్భిణీలు, 24 మంది చిన్న పిల్లలు, 48 మందికి సాధారణ జబ్బులకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమడాల సర్పంచ్ బాలమద్దిలేటి, ఈఓపీఆర్‌డీ రాధిక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గీతాలక్ష్మి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు

డోన్ రూరల్ : ఒక్క రూపాయి కూడ ఖర్చులేకుండా ప్రభుత్వం వైద్య సేవలు అందజేస్తుందని, ప్రజలు హెల్త్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎద్దుపెంట గ్రామంలో గురువారం ఎంపీడీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామచంద్రుడు, జెడ్పీటీసీ రాజ్‌కుమార్ యాదవ్, సర్పంచ్ బంగారు జయచంద్ర, రామదుర్గం సర్పంచ్ నాగన్న, వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, డాక్టర్ రాంభూపాల్, శ్రీకాంత్, నిఖిల్, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, హరికృష్ణ, శివకుమార్,హనుమంత్, తిమ్మారెడ్డి, రామాంజినేయులు, నాగరాజు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యం



మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ బుగ్గన

బేతంచెర్ల: పేదల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం శ్రీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ కమిటీ సభ్యులు ముర్తుజావలి, మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ అన్నారు. మండల పరిధిలోని సిమెంట్ నగర్ 2వ సచివాలయం పరిధిలో గురువారం సర్పంచ్ ఏస్తేరమ్మ,ఎంపీటీసీ ఇందిరమ్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ దస్తగిరి బాబు, ఈఓఆర్డీ వెంకట రంగనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్ నికార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. వైద్యులు సాగరిక, హెహతాబ్, భార్గవి, ఎండీ రఫీ, ఆరోగ్య సిబ్బంది రోగులకు బీపీ, షుగర్, రక్త, గల్ల, గుండె, కంటి తదిర పరీక్షలు చేశారు. అవసరం మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్ తిప్పమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్ రెడ్డి, గూని నాగరాజు, యాకోబ్, యోబ్, నాగ శంకర్, వన్నూర్ సాహేబ్, ఐజయ్య, సత్యం, ఎద్దులన్న, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి అద్దాలు



రెండు నెలల క్రితం కంటి పరీక్షలు చేశారు. కంటి అద్దాలు అవసరమని అప్పట్లో నమోదు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. కంటి పరీక్షల కోసం కర్నూలు, నంద్యాల వంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సాయం చేశారు. గ్రామస్థాయిలోనే పరీక్షలు నిర్వహించి అద్దాలు ఇస్తుండటం శుభపరిణామం.

– బార్నవాస్, సొదరదిన్నె



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి



హుస్సేనాపురంలో రోగిని పరీక్షించిన అనంతరం మందులు రాస్తున్న వైద్యాధికారి ఇంతియాజ్‌ఖాన్



మంగంపేటలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది



వైద్య శిబిరంలో ఓపీ నమోదు చేసుకుంటున్న మహిళలు, వృద్ధులు

కంటి పరీక్షలు చేయించుకున్నా..



కొద్ది రోజుల నుంచి కళ్లు సరిగా కనిపించడం లేదు. కళ్లలో నుంచి నీరు కారుతుంది. బయట కు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నా. ఇక్కడ వైద్య శిబిరం పెట్టడంతో వచ్చి చూపించుకున్నా. డాక్టర్లు ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా ఇచ్చారు. అవసరమైతే అద్దాలు ఇస్తామన్నారు.

– సుబ్బమ్మ,తోళ్లమడుగు

వైద్య సేవలు చాలా బాగున్నాయి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం. కాలికి దెబ్బతగలడంతో పాటు యూరిన్ సమస్య ఉండటంతో వైద్యం చేయించుకున్నా. మంచి మందులు ఇచ్చారు. ఇవే మందులు బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో కొనాలంటే వందల్లో ఖర్చు అవుతుంది. వైద్య సేవలు బాగున్నాయి.

– బాలన్న,ఉమ్మాయిపల్లె

అప్పుడపుడు క్యాంప్‌లు నిర్వహించాలి



ఆరేళ్లుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నా. ఇంటింటి సర్వేలో వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బంది టోకెన్ ఇచ్చారు. ఈ మేరకు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు ఓపిగ్గా అన్ని పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. వైద్య సేవలు బాగున్నాయి. అప్పుడప్పుడు ఇలాంటి హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తే బాగుంటుంది.

– పి సుమతమ్మ,పేషెంట్ బనగానపల్లె

ఉచిత పరీక్షలతో పాటు మందులు ఇచ్చారు



బీపీ, మోకాళ్ల నొప్పులు, ఆయాసంతో బాధపడుతున్నా. పట్టణాలకు వెళ్లకుండా మా ఊళ్లేనే వైద్య శిబిరం నిర్వహించడంతో బాధలు తప్పాయి. డాక్టర్లు ఓపిగ్గా వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు కూడా ఇచ్చారు. మాలాంటి పేదవాళ్ల కోసం గ్రామంలోనే వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం.

– అంకమ్మ సిమెంట్ నగర్, బేతంచెర్ల మండలం

మెరుగైన వైద్య సేవలు



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గర్భిణులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు.ఉచితంగా మందులు ఇవ్వడంతోపాటు ఆరోగ్య సూచనలు, సలహాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేసింది. అన్ని విభాగాలకు చెందిన డాక్టర్లు ఇళ్ల వద్దకే వచ్చి వైద్య సేవలందించడం సంతోషకరం.

– కౌసర్, గర్భిణి, సొదరదిన్నె

క్లుప్తంగా

పేదలకు అండ వైఎస్సార్ బీమా



బాధితురాలికి బీమా మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ పోచా రమాదేవి

సంజామల: వైఎస్సార్ బీమా పథకం పేదలకు అండగా నిలుస్తుందని, ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎంపీపీ పోచా రమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని ముక్కమల్లకు చెందిన కుమ్మరి హనుమంతుడు జూలై 30వ తేదీన ఎద్దు దాడిలో మృతి చెందగా అంత్యక్రియల నిమత్తం తక్షణ సాయం రూ.10 వేలు అదేరోజు అందజేశారు. ఈ మేరకు మిగిలిన బీమా మొత్తం రూ.4.90 లక్షలు గురువారం నామినీ అయిన కుమ్మరి నాగమ్మ అకౌంట్‌లో జమ అయ్యింది. ఈ మేరకు మంజూరు పత్రాలను నామినీకి ఎంపీపీ అందజేశారు. కార్యక్రమంలో ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో 41 రోజుల మహోత్సవం

కోవెలకుంట్ల: స్థానిక బనగానపల్లె చౌరస్తాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ 41 రోజుల కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏపీ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కర్రా గిరిజ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కర్రా హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు హోమం తదితర పూజలు చేశారు. తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సేవాభావం అలవర్చుకోవాలి

కోవెలకుంట్ల: ప్రతి ఒక్కరూ సేవా భావం అలవర్చుకుని తమ సంపాదనలో కొంత మొత్తాన్ని దాన ధర్మాలకు వినియోగించాలని ప్రకృతి పీఠం అధ్యక్షుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ నరసింహారెడ్డి చెప్పారు. అనాథలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రతి నెల అందజేసే పింఛన్ల ప్రక్రియను గురువారం ఆయన స్వగృహంలో చేపట్టారు. ప్రతి నెల సొంత నిధులతో 150 మందికి ఒక్కొక్కరికి రూ. 100 చొప్పున పింఛన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణస్వామి, సభ్యులు ఎల్‌ఐసీ శ్రీనివాసరెడ్డి, వెంకటేష్, సుబ్బయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలకు వెళ్లి పింఛన్ అందజేత

సంజామల: అనారోగ్య పరిస్థిల కారణంగా దూర ప్రాంతాలలో ఉన్న వారి దగ్గరి వెళ్ళి పింఛన్ అందజేస్తున్నడంతో వలంటీర్లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సంజామల మండల పరిధిలోని పేరుసోములకు చెందిన పింఛన్ లబ్ధిదారుడు దూదేకుల బాబయ్య అనారోగ్యంతో నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు స్పందించిన వలంటీర్ ఉషరాణి అక్కడికి వెవెళ్లి లబ్ధిదారునికి నగదు అందజేశారు. ప్రభుత్వంతో పాటు వలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బళ్లారికి వెళ్లి పింఛన్ అందజేత

డోన్ రూరల్ : చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన నాగేంద్ర బళ్లారిలోని కార్‌నాథ్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. వలంటర్ సులోచన గురువారం అక్కడికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేయగా లబ్ధిదారుడితోపాటు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తలసేమియా పింఛన్‌ల పంపిణీ

డోన్ రూరల్ : మండల పరిధిలోని కామగానికుంట్ల గ్రామంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఇద్దరు పిల్లలకు గురువారం గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సొంపురం రాతన వేమారెడ్డి, పెద్దతిమ్మారెడ్డిలు పింఛన్‌లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన హరిజన హన్సిక, హరిజన ఉమాదేవి కొద్ది రోజులుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని తెలిపారు. మంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్‌రెడ్డి సహకారంతో నెలకు రూ. 10 వేలు పింఛన్ వచ్చేల చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలు, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి ఖాజాబందే నవాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణా కేంద్రం పరిశీలన

ప్యాపిలి: మండల పరిధిలోని కలచట్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఉద్యాన ఫాం, ఉద్యాన రైతుల శిక్షణ కేంద్రాన్ని ఉద్యానశాఖ ఏడీ బాలాజీ నాయక్, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, జిల్లా సూక్ష్మ నీటి అధికారి సత్యనారాయణ తదితరులు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోన్ రూరల్ : మండల పరిధిలోని యు.కొత్తపల్లి గ్రామంలో ఉన్న హరిత గృహంలో క్యాప్సికం సాగు పంటలను గురువారం హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కె.బాలాజీనాయక్, నంద్యాల జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు, జిల్లా సూక్ష్మనీటి అధికారి సిహెచ్ సత్యనారాయణ, డోన్ ఉద్యాన శాఖ అధికారి జి.కళ్యాణి పరిశీలించారు. క్యాప్సికం సాగులో లాభాలు, నష్టాల గురించి రైతులను అడిగితెలుసుకున్నారు. అనంతరం అనంతరం షాడ్‌నెట్ నర్సరీలను తనిఖీ చేశారు. వారి వెంట ఆర్‌బీకె సిబ్బంది వెంకటరాముడు, నరసింహ, రైతులు ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధి విజయ సోపానాలు

- పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
- ఆరు నెలలు సైనికుల్లా పనిచేయాలి
- చంద్రబాబు చాప్టర్ క్లోజ్
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని, పక్కనే జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



సమావేశానికి హాజరైన గృహసారథులు, వలంటీర్లు

కోవెలకుంట్ల/బనగానపల్లెరూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగున్నరేళ్లలో పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు విజయ సోపానాలని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రెండవసారి సీఎంగా చేస్తాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. కోవెలకుంట్ల శివకాశి పంక్షన్ హాలులో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి యువనాయకుడు కాటసాని ఓబులరెడ్డి, కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి పోచా శీలారెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు షాజహాన్, కోవెలకుంట్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బీవీ నాగార్జునరెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరుణాకర్, దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరా నాగార్జునరెడ్డి, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా బనగానపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీర్లు, గృహసారథులు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతు పాపిరెడ్డి సమావేశమయ్యారు. ఆయా కార్యాక్రమాల్లో ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ ప్రసంగించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలుతోపాటు జరిగిన అభివృద్ధిని వివరించాలన్నారు. వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయిలో పరిపాలనను వికేంద్రీకరణ చేసి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారని పేర్కొన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలు, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌ల ద్వారా అందుతున్న సేవలను వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొనియాడుతూ ఆయా రాష్ట్రాల్లో ఇలాంటి కార్యక్రమాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టాయన్నారు. నాడు- నేడు కార్యక్రమం ద్వారా విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, సర్కారు బడుల రూపురేఖలు మారి పోయాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి గ్రామస్థాయిలోనే మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు. రూ. 22 కోట్లతో బనగానపల్లె పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, రూ. 3.50 కోట్లతో కోవెలకుంట్లలో 30 పడకల ఆసుపత్రి, రూ. 2.50 కోట్లతో అవుకు సీహెచ్‌సీని ఆధునీకరించామన్నారు. రూ. వంద కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఏర్పాటు చేసి శాశ్విత తాగు నీటి కష్టాలు తీర్చేదిశగా పనులు కొనసాగుతున్నాయన్నారు. రాబోయే ఆరు నెలలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సైనికుల్లా పనిచేయాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కోవెలకుంట్ల మండలానికి చెందిన గ్రామాల సర్పంచ్‌లు ఎల్వీ సుధాకర్‌రెడ్డి, లోకేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డీవీ శేషిరెడ్డి, బాలమద్దిలేటి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అమడాల శంకరయ్య, వెంకటేశ్వరరెడ్డి, చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, చిక్కేపల్లి ప్రసాదరెడ్డి, ఎల్ఐసీ రామసుబ్బారెడ్డి, రామశంకర్‌రెడ్డి, హరినాథరెడ్డి, పోతం రాంమోహన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఓబుళరెడ్డి, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు చాప్టర్ క్లోజ్

నలభైఏళ్ల రాజకీయ ఇండస్ట్రీ అని చెప్పుకునే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడి చాప్టర్ క్లోజ్ అని, రాజకీయ జీవితం ముగిసి పోయిందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి జోష్యం చెప్పారు. రూ. 371 కోట్ల స్కిల్ స్కాంలో సాక్ష్యాధారాలతో దొరికి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారన్నారు. ప్రజల సొమ్మును దిగమింగిన బాబుకు న్యాయస్థానం తగిన బుద్ధి చెప్పిందన్నారు. అవినీతి పరుడైన బాబుపై ఏ ఒక్కరికి సానుభూతి లేదని, కొందరు టీడీపీ నాయకులు దొంగదీక్షలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో టీడీపీకి మరోసారి గుణపాఠం చెప్పి వైఎస్సార్‌సీపీకి మరలా పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబులరెడ్డి, సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ఏపీకి జగన్నే ఎందుకు అనే కార్యక్రమంపై కార్యకర్తలకు నాయకులకు వివరించారు. కార్యక్రమంలో బనగానపల్లె ఎంపీపీ మానసవీణ, మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, జెడ్పీటీసీ లక్ష్మీ సుబ్బమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ,షేక్ ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, యాగంటి ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు గాథంశెట్టి వేణుగోపాల్, నూకల సుబ్బయ్య, కోడూరురామచంద్రారెడ్డి, అత్తార్‌జాహెద్, అబ్దుల్ ఫైజ్ ,తులసిరెడ్డి, శివరామిరెడ్డి, నీలిశ్రీనివాసులు, సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, ఈశ్వర్‌నాయక్, శంకర్‌రెడ్డి,రవికుమార్‌రెడ్డి,బాలు,సురేంద్రబాబు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

శోభాయమానంగా శౌర్య జాగరణ యాత్ర

డోన్ టౌన్ : విశ్వ హిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గురువారం శౌర్య జాగరణ యాత్ర డోన్ పట్టణంతో పాటు సీసంగుంతల, దొరపల్లె గ్రామాల్లో శోభాయమానంగా సాగింది. రథ యాత్రకు ప్రజలు డప్పువాయిద్యాల మధ్య హారతులు పడుతూ స్వాగతం పలికారు. కంభాలపాడు సర్కిల్ నుంచి స్టేట్‌బ్యాంక్ శ్రీరామ థియేటర్, పాత బస్టాండ్ మీదుగా యాత్ర రాముల దేవాలయం చేరుకుంది. ఇక్కడ నిర్వహించిన బహిరంగ సమావేశంలో డోన్ విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు రామ రాజేష్‌తో పాటు పలువురు వక్తలు ప్రసంగించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

బనగానపల్లెరూరల్ : పట్టణంలోని తెలుగుపేట ఎంపీపీ, కస్బా ఎంపీపీ పాఠశాలల్లో హెచ్‌ఎంలు ప్రతాప్, సుంకన్నల ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ప్రతాప్, కృష్ణయ్య, నా గరాజు, అబ్దుల్ షరీఫ్,షేక్ అబ్దుల్లా, సత్యనా రాయణ రెడ్డి, సుంకన్న, సత్యప్రకాష్, కలీం, పుష్ప లత, పెద్దరంగన్న కళావతికి ఎంఈఓ స్వరూప దుశ్శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్రను ఈ సందర్భంగా ఎంఈఓ వివరించారు.

పరామర్శ

బేతంచెర్ల: మేజర్ గ్రామ పంచాయతీ సిమెంట్ నగర్ ఉప సర్పంచ్ మమత అనారోగ్యంతో బాధపడుతూ కోలుకుంది. ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, యకోబ్, నాగశంకర్, గిడ్డయ్య, ఎద్దులన్న మమతను పరామర్శించారు.

బాలిక అదృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని గోరుమానుకొండకు బాలిక అదృశ్యమైనట్లు ఏఎస్ఐ లింగమయ్య గురువారం తెలిపారు. తిరుమలేష్ కుమార్తె వెంకటేశ్వరి ఇంటర్ పూర్తి చేసి ఇంటి దగ్గర ఉంటుంది. గురువారం తెల్లవారుజామున ఇంటినుంచి బయటకు వెళ్లింది. బంధువుల దగ్గర వెతికినా ఆచూకి తెలియలేదు.తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో కర్ణాటక మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సెబ్ సీఐ భీమలింగ తెలిపారు. 90 ఎంఎల్ 61 జాన్సన్ ఒరిజనల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లను ముల్లగుర్తి మధు భూపాలు నుంచి స్వాదీనం చేసుకొని విచారించామన్నారు. అతడు డోన్‌కు చెందిన దూదేకుల దస్తగిరి, షేక్షావలి తనకు సరఫరా చేస్తారని తెలిపారు. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు సెబ్ సీఐ భీమలింగ తెలిపారు.

బాధితులకు సత్వర న్యాయం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

డోన్ టౌన్ : ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ చైర్మన్, డోన్ ఆర్డీఓ వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు డోన్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి తెలిపారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం కమిటీ సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ జీవో నంబరు 95ను అనుసరించి బాధితులకు సత్వర న్యాయం అందించేకు ఏర్పాటు చేసిన ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒక సారి సమావేశమై చర్చించు కోవాలన్నారు. డోన్ డివిజన్ లెవల్‌లో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైర్మన్‌గా తాను వ్యవహరిస్తానని ఆర్డీఓ చెప్పారు. కార్యదర్శిగా డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, గౌరవ ఎక్స్‌అఫిషియో సభ్యులుగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎక్స్ అఫిషియో సభ్యులుగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు ఎస్సీ, ఎస్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, సబ్ డివిజన్ పోలీసు అధికారి, ఎస్సీ,ఎస్టీలకు చెందిన ఇద్దరు నాన్ అఫిషియల్ సభ్యులతోపాటు ఇద్దరు నాన్ ఎస్సీ, ఎస్టీకి చెందిన స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ తెలిపారు. డోన్, బేతంచెర్ల, ప్యాపిలి తహసీల్దార్లు విద్యా సాగర్, నరేంద్రనాథ్‌రెడ్డి, రవీంద్రవర్మ, సీఐ ప్రవీణ్ కు మార్, ఎస్ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నాయకులు సహకరించాలి

డోన్ టౌన్ : ఓటర్ల జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు అఖిల పక్ష పార్టీల నాయకులు సహకరించాలని ఆర్డీఓ వెంకటరెడ్డి అన్నారు.స్థానిక కార్యాలయంలో గురువారం సాయిత్రం అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తహసీల్దార్లు విద్యా సాగర్, చంద్రశేఖర్‌వర్మ, నరేంద్రనాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రహదారులకు అడ్డంగా విద్యుత్ స్థంభాలు సరికాదు

డోన్ : పట్టణ శివారులోని పాతపేట నుండి పాత, కొత్తబుగ్గల రహదారులకు అడ్డంగా విద్యుత్ స్థంభాలు నాటడం సరికాదని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ రైల్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైల్వే డబ్లింగ్ పనులు జరుగుతున్న ప్రాంతంలో పాత, కొత్తబుగ్గలతో పాటు మాలిక్‌బాబా సంస్థాన్‌కు నిత్యం వేలాది మంది ప్రజలు వెళ్తుంటారని ఆయన రైల్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.గురువారం ఆ ప్రాంతాన్ని సందర్శించి డబ్లింగ్ పనులు చేపడుతున్న రైల్వే అధికారులతో చర్చించి ప్రధాన రహదారికి విద్యుత్ స్థంభాలు అడ్డంకిగా ఉండకుండా చూడాలన్నారు. రైల్వే అధికారులు కూడా వెంటనే తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఏఈ సురేష్, వైస్‌చైర్మన్ కోట్రికె హరికిషన్, పాతబుగ్గ దేవస్థానం కమిటీ చైర్మన్ బైసాని రాజు, కౌన్సిలర్ దినేష్‌గౌడ్ పాల్గొన్నారు.